# సమకాలీన ప్రపంచం

1. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

జ. ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్‌ని ఓ బోస్నియన్ సెర్బ్ హత్య చేశాడు. దీనిపై విచారణ జరిపించాల్సిందిగా ఆస్ట్రియా సెర్బియాను కోరింది. అయితే సెర్బియా దీనిపై స్పందించకపోవడంతో సెర్బియాపై జులై 28, 1914న ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది. ఇదే మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

2. నానాజాతి సమితి రూప శిల్పి ఎవరు?

జ. నానాజాతి సమితి రూపశిల్పి ఉడ్రోవిల్సన్

3. డ్యూమా అంటే ఏమిటి?

జ. రష్యా జాతీయ అసెంబ్లీని డ్యూమా అంటారు.

4. బాల్కన్ సమస్య అంటే ఏమిటి?

జ. టర్కీ సుల్తాన్ పాలన ఉన్న బాల్కన్ దేశాల్లో క్రైస్తవులు స్వాతంత్ర్యం కోసం తిరుగుబాటు చేశారు. దీన్నే బాల్కన్ సమస్య అంటారు.

5. U. S. S R అంటే ఏమిటి?

జ. రష్యా విప్లవానాంతరం ఏర్పడిన రష్యా సమాఖ్య 'యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ సోవియట్ రిపబ్లిక్'

6. లెనిన్ అసలు పేరేమిటి?

జ. లెనిన్ అసలు పేరు 'వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉలియనోవ్'

7. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ సమితి?

జ. నానాజాతి సమితి (1920)

8. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సంవత్సరం

జ. 1914

9. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ రాజు

జ. విలియమ్-2

10. పారిస్ శాంతి ఒప్పందం జరిగిన సంవత్సరం

జ. 1919

11. మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి

జ. వర్సెయిల్స్ సంధి

12. వర్సైయిల్స్ సంధి జరిగిన సంవత్సరం

జ. 1919

13. నానాజాతి సమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ. జెనీయా

14. రష్యాను పరిపాలించిన చివరి చక్రవర్తి

జ. నికొలస్–II

15. బోల్షివిక్ పార్టీ స్థాపకుడు

జ. లెనిన్

16. రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగిన సంవత్సరం

జ. 1917

17. మొదటి ప్రపంచయుద్ధం నుంచి తప్పుకున్న దేశం

జ. రష్యా

18. యూరప్‌లో పారిశ్రామికీకరణ సాధించిన మొదటి దేశం

జ. ఇంగ్లాండ్

19. 1931లో మంచూరియాపై దండెత్తిన దేశం.

జ. జపాన్

20. మెన్షివిక్‌ల నాయకుడు

జ. కరెన్స్కీ

21. ఇస్క్రా పత్రిక సంపాదకుడు

జ. లెనిన్

22. బోల్షివిక్ పార్టీ స్థాపించిన సంవత్సరం

జ. 1903

23. రష్యాలో జాతీయ అసెంబ్లీని ఏమంటారు?

జ. డ్యూమా

24. రష్యాలో బానిసత్వాన్ని రద్దుచేసిన జార్

జ. అలెగ్జాండర్–II

**25. 1894లో విధ్వంసవాదులు హత్య చేసిన జార్**

జ. అలెగ్జాండర్-III

**26. సింహాసనాన్ని వదిలిపెట్టిన చివరి జార్ ఎవరు?**

జ. నికొలస్-II

**27. రవి అస్తమించని సువిశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన దేశం?**

జ. బ్రిటన్

**28. USSR పూర్తిరూపం**

జ. యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ సొవియట్ రిపబ్లిక్

**29. జపాన్ మంచూరియాపై దండెత్తిన సంవత్సరం**

జ. 1931

SAKSHI